

ఉపాధిహామీ కూలీలకు టిఫిన్ బాక్సులను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

## నిరుపేదల సంక్షేమానికి మంత్రి ఎర్రబెల్లి కృషి

దేవరుప్పుల, సెప్టెంబర్ 30: పేదల సంక్షేమంతోపాటు వారి ఆర్థికాభివృద్ధికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి చేస్తున్నారని సర్పంచ్ ఆకవరం సుజనా రెడ్డి అన్నారు. మండలంలోని పెదమడూరులో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉపాధిహామీ కూలీలకు అందించిన టిఫిన్ బాక్సులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలతోపాటు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి ఎర్రబెల్లి పేదలకు సాయం చేస్తున్నారని వివరించారు. యువకులకు డ్రైవింగ్ లైసెన్స్, మహిళలకు కుట్టు మిషన్లు, కరోనా సమయంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాలను ట్రస్ట్ అందించిందని కొనియాడారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మంత్రి ఎర్రబెల్లి వెంటే ఉంటారని, ప్రతిపక్షాలకు చోటులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పానుగంటి గిరి, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ ఆకవరం పెద్దా రెడ్డి, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేశ్, గ్రామ అధ్యక్షుడు బండారు రాములు, చంద్రగిరి సంపత్ పాల్గొన్నారు.



కొన్నెలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందిస్తున్న వెంకట్‌గౌడ్

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 30 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొన్నె సర్పంచ్ వెంకట్‌గౌడ్ అన్నారు. శనివారం స్కూల్ గేమ్స్ అఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లోనూ అవకాశాలు కల్పిస్తున్నారని వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం శోభారాణి, పీఈటీ శేఖర్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు దశరథ పాల్గొన్నారు.



నర్మెట మండల నూతన కార్యవర్గం

## ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం మండల కమిటీ

నర్మెట, సెప్టెంబర్ 30: తెలంగాణ ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా నర్మెటకు చెందిన వలబోజు రమేశ్‌ను ఎన్నుకున్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎక్కల్దేవి జనార్ధన్, జిల్లా ఆర్గనైజర్ గోపగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల గౌరవాధ్యక్షుడిగా కొంపెల్లి భాస్కర్, ఉపాధ్యక్షుడిగా బొడికె వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుండేటి రాంచందర్, సహాయ కార్యదర్శిగా ముదిగొండ అరుణ్‌కుమార్, రాకేశ్, కోశాధికారిగా గొలుసుల కర్ణాకర్, ఆర్గనైజర్‌గా గోల్కొండ లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా కే చరణ్‌కుమార్, అంజి, కే రాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, కార్తీకర్, అనిల్, అజయ్, సుధాకర్, మహేశ్, ప్రవీణ్, భాను, రవి, సంపత్ ఎన్నికయ్యారు.

## సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జనగామ హైండ్లూమ్ ఏడీ చౌడేశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వర సిల్క్ సోసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంట మొగ్గాలకు బదులు స్టాండ్ మగ్గాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పొదుపు పథకంలో చేరాలని కోరారు. చేనేత భీమా పథకంలో 65 సంవత్సరాల వరకు వర్తించేలా ప్రభుత్వం వెసలుబాటు కల్పించినందుకు ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం నగేశ్, నరేశ్, కొండ సిద్ధయ్య, మచ్చ నరేందర్, మంగళంపల్లి కృష్ణమూర్తి, గుర్రపు బాలరాజు, వల్లాల శ్రీను, పాశికంటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యానికి భరోసా..

- సర్కారు దవాఖానల్లో 'ఆరోగ్య మహిళ'
- కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలు
- 30 వారాల్లో 2,564 మంది మహిళలకు పరీక్షలు
- జిల్లాలో ఏడు చోట్ల ప్రత్యేక కేంద్రాలు
- ఖరీదైన 54 రకాల వ్యాధులకు చికిత్స
- ప్రతి మంగళ వారం ప్రత్యేక టెస్టులు





జనగామ అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్యులు, ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలకు వచ్చిన మహిళలు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 30 : మహిళల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శద్ధ తీసుకుంది. సాధారణంగా వచ్చే రొమ్ము క్యాన్సర్, రక్త హీనత, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, థైరాయిడ్, రుతుస్రావం, ఊబకాయం, బీపీ, షుగర్, సూక్ష్మపోషకాలు, విటమిన్ లోపం వంటి జబ్బులను ఆదిలోనే గుర్తించి వారి ఆరోగ్యానికి భరోసా కల్పించడానికి చర్యలు చేపట్టింది. దీనికోసం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాల్లో కేవలం మహిళా వైద్యులతో ఉచితంగా ఖరీదైన 54 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తున్నారు. ప్రధానంగా ఎనిమిది రకాల జబ్బులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య చికిత్స అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. ప్రపంచ మహిళా దినోత్సవం రోజైన గత మార్చి 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాలో మొదటి విడుతగా స్టేషన్ ఘన్‌పూర్, ఇప్పగూడెంలో ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అవి సత్ఫలితాలు ఇస్తుండడంతో రెండో విడుతగా బచ్చన్నపేట, పాలకుర్తి, దేవరుప్పుల, లింగాల ఘనపురం, జనగామ అర్బన్ హెల్త్ సెంటర్ (ధర్మకంచ)లోకేంద్రాలను ప్రారంభించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఏడు ఆరోగ్య మహిళా కేంద్రాలు విజయవంతంగా పనిచేస్తున్నాయి.

**ఇప్పటి వరకు 2,564 మందికి పరీక్షలు..**

ఆరోగ్య మహిళా కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నా రు. గత 30 వారాల్లో 2,564 మందికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా 227 మందికి గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, మరో 227 మందికి నోటి క్యాన్స ర్, 63 మందికి స్కానింగ్, 16 మందికి రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. మ రో 251 మందిని పై ఆసుపత్రులకు రెఫర్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఆరోగ్య మహిళా కేంద్రం పరిధిలో ఒక మహిళకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో జిల్లా ఆసుపత్రిలోని పాలియేటివ్ కేర్ ద్వారా చికిత్స అందిస్తున్నారు.

**ముందుగానే వ్యాధుల గుర్తింపు..**

మహిళలు సకాలంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోని కారణంగా అనేక మంది క్యాన్సర్, రక్తహీనత వంటి వ్యాధులు ముదిరి ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిని అధిగమించేందుకు ముందుగానే ఆరోగ్య మహిళా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందిస్తుండడంతో ఎంతగానో ఉపయోగంగా ఉంది. దీంతో ఆరోగ్య మహిళా కేంద్రాలకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. మెరుగైన సేవలందుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**'ఆరోగ్య మహిళ'తో సత్ఫలితాలు**



ఆరోగ్య మహిళ కార్యక్రమం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఏడు ఆరోగ్య కేంద్రాల ద్వారా మహిళలకు ఉచితంగా ఖరీదైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. టెస్టుల అనంతరం అవసరమైన పేషెంట్లకు మందులు కూడా అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభు త్వం మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. వివిధ క్యాన్సర్ కారక వ్యాధుల అనుమానం ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

–డాక్టర్ చేపూరి ప్రశాంత్, డీఎంహెచ్‌వో

## ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



కొత్తపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో సురేందర్‌నాయక్

లింగాలఘనపురం, సెప్టెంబర్ 30, ప్రతి పౌరుడూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో సురేందర్‌నాయక్ అన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొత్తపల్లిలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షణికావేశంలో చేసిన నేరాలకు జీవితాంతం బాధపడాల్సి వస్తోందన్నారు. తమకు తెలియకుండానే కొన్ని సందర్భాల్లో నేరాలు చేసి జైళ్ల పాలవుతారన్నారు. చట్టాలగురించి ఏ మాత్రం అవగాహన ఉన్నా ఇలాంటివి జరగవన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగ స్రవంతీనాగరాజు, ఎంపీటీసీ గండి మంగ వ్వయాదగిరి, ఆర్ఐ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**హక్కులపై అవగాహన కలిగి ఉండాలి**

బచ్చన్నపేట : మండలంలోని వీఎస్సార్.నగర్‌లో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కోనేటి స్వామి ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 ఏండ్లు నిండిన వారంతా విధిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇటీవల కులం సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడిన బెల్దారీ వారికి అమె కుల ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆంద్రయ్య, చవాన్ నరేశ్, యాదగిరి, గణేశ్, సిద్ధిరాములు, అన్వర్, సురేశ్, అనసూయ, జైహింద్, రాజు, శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించం : సీఐ



ఏసీపీకి మొక్కను అందిస్తున్న సీఐ రాజు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 30 : ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించమని సీఐ సట్ల రాజు అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ సీఐగా శుక్రవారం రాత్రి బాధ్యతలు చేపట్టిన ఆయన ఏసీపీ శ్రీనివాస్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ త్వరలో శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అందరూ నిబంధనలు పాటించాలని కోరారు. ప్రజల సహకారంతో మండలంలో శాంతి భద్రతలు పరిరక్షిస్తామని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా వచ్చి చెప్పుకోవచ్చన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దేవరుప్పుల, సెప్టెంబర్ 30: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పల్లె దవాఖాన వైద్యాదికారి మైదం శ్రీలక్ష్మి అన్నారు. మండలంలోని ధర్మగడ్డ తండాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేతృత్వంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించగా, స్థానిక సర్పంచ్ గుగులోత్ సునీత ప్రారంభించారు. వైద్యాధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో నీటి నిల్వలు పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ఇండ్లలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, వారానికోరోజు డ్రైడే పాటించాలని కోరారు. ఇంట్లో రోళ్లు, టైర్లు, కుండీల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని కోరారు. దోమలతో డెంగీ, మలేరియా, మెదడు వాపు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని కోరారు. అనంతరం రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి మం దులు అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ భాగ్య, ఏఎన్ఎం సృజన, జ్యోతి, ఆశలు ఏలేంద్ర, విజయ, సరిత పాల్గొన్నారు

ESTD : 1998
**CHRISTU JYOTHI**
**INSTITUTE OF TECHNOLOGY & SCIENCE**
TSPGECET CODE: CJIT1
(A Catholic Christian Minority Institution)
(Approved by AICTE & Affiliated to JNTUH)
Colombonagar, Yeshwanthapuram, Jangaon (Mdl & Dist), 506 167.
Website: www.cjits.ac.in. Contact: 9346474916 & 9866348580

**Admission Notification For M.Tech. 1st Year**
**B - Category Seats**

| M.Tech Course | Intake | B. Category Seats |
|---|---|---|
| Electrical Power Systems | 24 | 07 |

Application for admission into above mentioned M.Tech Course for the academic year 2023-24 under 'B' Category (Management quota) for the eligible candidates who posses B.Tech in EEE or its equivalent program. The Applications can be submitted in the college office on or before 05-10-2023.

Date: 30-09-2023
FR. D. VIJAYA PAUL REDDY
Director/Correspondent